## గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన - ఎస్పీ యోగేష్ గౌతమ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన టి జి పి ఎస్సీ గ్రూప్ 3 రాత పరీక్ష కు సంభందించి పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని సూర్య లక్ష్మి డిగ్రీ కళాశాల, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, సోషల్ వెల్ఫేర్ కాలేజ్ నందు పరీక్షా కేంద్రాలను సందర్శించి పోలీసు అధికారులు సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూం కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతు న్నాయని తెలిపారు. ఎస్పీ తో పాటు డిఎస్పి ఎన్ లింగయ్య, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తది తరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 18 నవంబరు 2024 పేజీలు 8

# గడ్డి..... మేశారు

- గడ్డి వాముకు ఇంటి నెంబర్ ఇచ్చిన మున్సిపల్ అధికారులు
- ఒక వ్యక్తితో 30 వేలు డిమాండ్ చేసిన అధికారి
- మున్సిపాలిటీలో అవినీతి మాయజాలలు
- మున్సిపాలిటీ పై జిల్లా అధికారుల తనిఖీలు కరువు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రాజు తలుచుకుంటే రాజ్యాన్ని ఏమైనా చేయగలను నా సామ్రాజ్యంలో నేను చెప్పింది వేదం నేను ఆదేశించినట్లే రాజ్యంలో ప్రజలు నా ఆదేశాలను పాటించి నేను ఇచ్చిన తీర్పునే శిరసావోయించాలని అనే సామెతతో ఆలంపూర్ మున్సిపాలిటీలో ప్రజలకు అన్ని విధాల అధికారులు అండదండలుగా ఉండి అధికారులు ప్రజలకు కావలసిన సేవలను అందించాల్సిన బాధ్యత ఉన్న అట్టి బాధ్యతను అధికారులు నిద్రమత్తులో ఉంది ప్రజల యొక్క అవసరాలు తీరుస్తే నాకేమిటి లాభం అనే ఆలోచన ధోరణిలో ఆలంపూర్ మున్సిపాలిటీలో అధికారులు తమ విధులను ఇష్టానుసారంగా ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు సృష్టించి విధులను నిర్వర్తిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీలో కొంతమంది పేదవారు అష్ట కష్టాలు పడి గృహాలు నిర్మించుకొని తమ కుటుంబాలు గృహంలో జీవనం కొనసాగించే విధంగా చేసుకోవాలనే నిబంధనతో ఇంటి నెంబర్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వాస్తవంగా నిర్మించుకున్న గృహాలకు అధికారులు ఇంటి నెంబర్ ఇవ్వకుండా నిర్మాణంలో లేని ఖాళీ స్థలంలో గడ్డివాములు వేసుకున్న వాటికి ఇంటి నెంబర్లు అలంపూర్ మున్సిపల్ అధికారులు ఇస్తున్నారు అంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మనుషులు ఉండే గృహాలకు ఇంటి నెంబర్లు ఇవ్వకుండా ఖాళీ ప్రదేశాలలో గడ్డివాములు నిర్మించుకున్న వాటికి ఇంటి నెంబర్లు ఇచ్చి ఇష్టానుసారంగా లంచాల అవతారాలలో ఎక్కువ మొత్తంలో పుచ్చుకొని ఖాళీ ప్రదేశంలో ఉన్న గడ్డివాములకు ఇంటి స్థలాలు ఇస్తూ అలంపూర్ మున్సిపాలిటీ ని అధికారులు చిత్రవిచిత్రాలతో తమ యొక్క అధికారం చేత మాకు ఎంత ఇస్తావు నీ పని చేసి పెడతా అనే ధోరణిలో అధికారులు ఉగ్రూతలు ఊగుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అలంపూర్ మున్సిపాలిటీలోని ఏడవ వార్డులో ఒక కాలనీలోని ఒక రైతు ఖాళీ స్థలంలో గడ్డివామును వేసుకొని చాలా రోజులు అయింది. అధికారులు ఖాళీ ప్రదేశంలో ఉన్న అట్టి గడ్డివామును ఫోటోలు తీసి ఇంటి నెంబర్ను అలంపూర్ మున్సిపాలిటీ అధికారుల లాగిన్ లో నమోదు చేసి 21-31 అనే ఇంటి నెంబర్ను గడ్డివామ ప్రదేశానికి కేటాయించడం జరిగింది. అధికారులు నిద్రమత్తులో ఉన్నారా లేక లంచాలకు అలవాటు పడి ఇచ్చిన డబ్బును సరిపుచ్చుకోలేక కాళీ ప్రదేశంలో ఉన్న గడ్డివాముకు ఇంటి నెంబర్ కేటాయించడం చాలా ఆసక్తికరంగా ఉండాలని ప్రజలు మున్సిపల్ అధికారులపై మండిపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా గడ్డి వాము వేసిన ప్రదేశం కాళీ స్థలం గానే ఉన్నది అని ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది ప్రజలు ఆరోపిస్తున్నారు. గృహం నిర్మించిన వాటికి ఇంటి నెంబర్లు ఇవ్వకుండా గడ్డివాములు వేసిన కాళీ ప్రదేశంలో ఉన్నవాటికి మునిసిపల్ అధికారులు ఇంటి నెంబర్లు ఇవ్వడం ఎంతవరకు సబవని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అలంపూర్ మున్సిపాలిటీ పై ఓ సారి పరిశీలిద్దాం....

**- గడ్డివాముకు ఇంటి నెంబర్ ఇచ్చిన మున్సిపల్ అధికారులు :** అలంపూర్ మున్సిపాలిటీలో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు అధికారులు సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు దండిగా వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఎవరు పట్టించుకోకపోవడంతో సిబ్బంది చేతివాటం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నాయని

మిగతా 2లో

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను ఆదివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ముందుగా చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఎంతమంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ మెర్సి వసంతను అడిగి తెలుసుకున్నారు. ఆ కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించి, అభ్యర్థులకు తాగునీటి వసతి కల్పించారా? లేదా అడిగారు. సీసీ కెమోరాలను ఏర్పాటు చేశారా? లేదా? చేస్తే ఎన్ని కెమోరాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు. తర్వాత కలెక్టర్ పట్టణంలోని రవితేజ టాలెంట్ స్కూల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం నమోదు గురించి ఆ కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తో మాట్లాడారు. టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. చివరగా జిల్లా కేంద్రానికి సమీపంలోని ద్వారక పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని సైతం ఆమె పరిశీలించి అక్కడి వసతి సౌకర్యాలను చూశారు. ఉదయం, మధ్యాహ్నం రెండు పరీక్షల ప్రశ్నాపత్రాలు ఒకేసారి వస్తాయా? లేక వేర్వేరుగా వస్తాయా అని అక్కడి సీ ఎస్ ను అడిగారు. రెండు పెట్టెలలో ఒక దాంట్లో ప్రశ్నా పత్రాలు,మరో దాంట్లో ఓ ఎం ఆర్ సీట్లు వచ్చాయని, ఉదయం, మాధ్యాహ్నం జరిగే పరీక్షల ప్రశ్నాపత్రాలు వేరువేరుగా వస్తాయని, సాయంత్రం పరీక్ష ముగిసిన తర్వాత ఆ రెండిటిని వేరువేరు పెట్టెలలో భద్రపరిచి బందోబస్తు మధ్య తరలిస్తామని అక్కడి సి ఎస్ కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగానిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకుఅనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. అభ్యర్థుల ఫోన్లు, వాచ్‌లు ఎక్కడ పెడుతున్నారని ప్రశ్నించగా కేంద్రం బయట ప్రత్యేకంగా ఒక కౌంటర్ ఏర్పాటు చేశామని, అక్కడే అభ్యర్థుల వస్తు సామాగ్రిని భద్రపర చినట్లు సిఎస్ తెలిపారు.

## గ్రూప్-3 పరీక్ష కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్

- పరీక్షలు సజావుగా నిర్వహించాలి






**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని జయప్రకాష్ నారాయణ్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్,ఆల్ మదీనా కాలేజి, పాలమూరు యూనివర్శిటీ,ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను, మధ్యాహ్నం మౌంట్ బాసిల్ పాఠశాల, ఎం.వి.ఎస్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. పరీక్ష సమయంలో ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతించకూడదని అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి వెళ్లేలా చూడాలన్నారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 52 పరీక్ష కేంద్రాల్లో 19465 అభ్యర్థులకు గాను అభ్యర్థులు పరీక్షకు 10646 మంది హాజరయ్యారని, 8819 మంది అభ్యర్థులు గైర్హాజర్ అయ్యారని,మధ్యాహ్నం రెండవ పేపర్ హిస్టరీ, పాలిటీ, సొసైటీ పేపర్ కు 10538 మంది హాజరు కాగా,8927 మంది గైర్హాజరు అయ్యారని కలెక్టర్ తెలిపారు.

## నేడు లోకుర్తి ఉప కేంద్రం లో విద్యుత్ అంతరాయం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలంలోని కానుకుర్తి లైన్ మరమ్మత్తుల కారణంగా 33/11 కె వి లోకుర్తి సబ్ స్టేషన్ పరిధిలోని లోకుర్తి, ఆశన్ పల్లి, చాకల్ వాని పల్లి, ఎల్సన్ పల్లి, పిడెంపల్లి, కందెన్ పల్లి గ్రామాలకు ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 2 గం. లవరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దామరగిద్ద ఏ ఈ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

## మాజీ స్పీకర్ చేతుల మీదుగా అవార్డు పొందిన నరేష్



**మద్దూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి మద్దూరు పరిధిలోని కొత్తపల్లి నివాసి అయిన నరేష్ మార్క్స్ గ్లోబల్ పౌండేశన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్ భాగంలో నేషనల్ బెస్ట్ యువ పురస్కారం అవార్డు తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి చేతుల మీదుగా శనివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో అవార్డు అందుకున్నారు ఈ విషయం పట్ల పలువురు అభినందలు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఊర్కొండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పిఏసీఎస్ గోదాం వద్ద ఆదివారం వరి కొనుగోలు కేంద్రాన్ని పిఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి పీఏ సీఎస్ సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ సీ ఈ వో వెంకట్ రెడ్డి, ఎఈవో. అరుణ నాయకులు తిరుపతి రెడ్డి, పర్వత్ రెడ్డి, ఆయూబ్ పాషా, ఫరీద్, వెంకటయ్య, మ్యాకల శ్రీనివాసులు, అరిఫ్, కంఠం విజయుడు, చంద్రమౌళి, కొమ్ము శ్రీను తదితరులు ఉన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తిలో పర్యటించనున్నారు. ఉదయం 11 గంటలకు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు, అదేవిధంగా 12 గంటలకు మార్చాల గ్రామంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకానున్నారని కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు, పార్టీ నాయకులు, కౌన్సిలర్లు హాజరుకావాలని కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** మహమ్మదాబాద్ మండలం లింగాయపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మహమ్మదాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం. నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సన్న వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ వీరభద్రయ్య,మాజీ సర్పంచులు నీరటి లక్ష్మయ్య, నీలేష్ నాయక్,రైతులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా ఎస్పీ

- జిల్లాలో 31 కేంద్రాల్లో ప్రశాంత గా కొనసాగిన పరీక్షలు
- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు
- పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్163 %బీఎన్ఎస్ఎస్% 144 సెక్షన్అమలు.
- ఎస్పీ రావుల గిరిధర్..





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఈ రోజు గ్రూప్ – 3 రాత పరీక్షలకు సంబంధించి వనపర్తి జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, రాజపేట్ గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల, కొత్తకోటలో నివేదిత జూనియర్ కళాశాల, బెస్ట్ గ్రామర్ హై స్కూల్, తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పి సూచించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో మొత్తం 31 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎస్పీ గారితో పాటు వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, కొత్తకోట సీఐ, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత పీఈటి బి.గోపాలంను సన్మానించిన గురుకుల ప్రిన్సిపాల్ చంద్రకళ





**మక్తల్ మేజర్ న్యూస్ :** ఈ నెల11 నుండి 14 వరకు జడ్చర్లలో జరిగిన సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలల పదవ జోనల్ స్థాయి క్రీడల్లో మండల పరిధిలోని సంగంబండ సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు పదవ జోనల్ స్థాయి క్రీడల్లో పది బంగారు పతకాలు,ఎనిమిది వెండి పథకాలు,ఎనిమిది కాంస్య పథకాలు, మెమెంటోళ్లు, ప్రశంసా పత్రాలు సాధించడానికి కృషిచేసిన కోచ్ విశ్రాంత పిఈటి బి.గోపాలం కేవలం పది రోజులపాటు బాలికలకు క్రీడలలో ఉచితంగా మెరుగైన శిక్షణ ఇచ్చినందుకు, మా విద్యార్థినులు ముప్పై పథకాలు సాధించారని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ పేర్కొంటూ, ఆయన సేవకు గుర్తింపుగా, బి.గోపాలమును ఆదివారం పాఠశాలలో, జోనల్ క్రీడలలో పథకాలు సాధించిన క్రీడాకారిణులు,ప్రిన్సిపల్ చంద్రకళ, శాలువా మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించి, అభినందించారు. ప్రిన్సిపల్ చంద్రకళ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో మా పాఠశాల బాలికలకు క్రీడలలో క్రీడా మెలకువలను సానబెట్టి, ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన కోచ్ బి.గోపాలం అభినందనీయుడని, ఆయన సేవలు మా పాఠశాలకు చాలా అవసరమని ,నిరంతరము మా విద్యార్థులకు క్రీడలలో శిక్షణ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు శ్రీలత, వేదవతి, ఉపాధ్యాయులు శారద, లక్ష్మి,తిరుపతమ్మ ,ప్రియాంక ,సుధా, అనిత,భారతి,ఆరు వందల మంది బాలికలు పాల్గొన్నారు.

## వివాహ శుభ కార్యాల్లో బిజెపి నేతల సందడి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం,జిల్లా కేంద్రాల్లో ఆదివారం వివాహ శుభ కార్యాల్లో బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు వధు వరులను చిన్నారిని ఆశీర్వదించి సందడి చేశారు. మండలంలోని జాజాపూర్ మాజీ సర్పంచ్ బి.కిష్టప్ప కుమారుని వివాహం,అపిరెడ్డిపల్లి,శ్యాసన్ పల్లి గ్రామాల్లో కార్యకర్తల వివాహంలో,పట్టణంలోని పటేల్ వారి పెళ్లి,టి ఎన్ ఆర్ కుటుంబ చిన్నారి దొలారోహనంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే. రతంగ పాండు రెడ్డి, బిజెపి యువ నాయకుడు కే.సత్య యాదవ్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ,పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,మండల అధ్యక్షుడుసాయిబన్న,ప్రధాన కార్యదర్శి గనప శ్రీనివా స్,కార్తిక్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో విద్యార్థులు ప్రతిభ






**గోపాలపేట మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రం స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో గోపాల్పేట మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచి సిల్వర్ మోడల్ గోల్డ్ మెడల్ సాధించినట్లు మాస్టర్ సురేందర్ తెలిపారు అండర్ టెన్ ఇయర్స్ బాయ్స్ స్పైరింగ్ విభాగంలో దేవాన్స్ విద్యార్థి ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారని అదేవిధంగా అండర్ 17 విభాగంలో మండల పరిధిలోని ఏదుట్ల గ్రామానికి చెందిన ఎల్ గణేష్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు గెలుపొందిన విద్యార్థులకు మాస్టర్లు లలిత పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ రుక్మేందర్ మాస్టర్ సురేందర్ విద్యార్థులను అభినందించారు.

## డాక్టర్ ముహమ్మద్ అబ్దుల్ ఖలీక్ కి ఘన సన్మానం...






**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పోలీస్ లైన్ పాఠశాలల్లో ఉర్దూ భాష పండిత్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ ఖలీక్ ఉస్మా నీయా విశ్వవిద్యాలయ నుండి పీహెచ్డీ పట్టం సందర్భంగా ప్రభుత్వ పోలీస్ లైన్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జయశ్రీ, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా అబ్దుల్ ఖలీక్ కి ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించి అభినందించారు. ఆయన ఉర్దు నవలలో ఇతర భాషాల నుంచి తరజన (%ubతీఘఅంశ్రీఫ్వం%) చేయబడిన అంశంపై డాక్టర్ పట్టం సాధించినట్లు పేర్కొన్నారు. 2012 డీఎస్సీలో ఉర్దూ పండిత్ టీచర్ గా నియమౌతులై గద్వాల జిల్లా, మహబూబ్ నగర్ లో వివిధ పాఠశాల విధులను నిర్వహిస్తూ గత ఐదేళ్ల నుంచి కృషితో డాక్టరేట్ పట్టం సాధించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనని అభినందించారు.

### మానవత్వం చాటుకున్న బిఎస్పి జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ బస్టాండ్ ఎదురుగా కొన్ని రోజుల నుండి ఒక వ్యక్తి మతిస్థిమితం లేని మాటలు రాని ఆ వ్యక్తికి కాలుకు దెబ్బ తగిలి పూర్తిగా ఇన్ఫెక్షన్ కి గురై నడవలేని పరిస్థితిలో ఉన్నాడు చర్మం పూర్తిగా పురుగులతో ఉన్న కాళ్లకు నారాయణపేట బిఎస్పి జిల్లా అధ్యక్షుడు బొదిగెలి శ్రీనివాస్ సొంత డబ్బులతో శనివారం రాత్రి సమయంలో ఆర్.ఎం.పి వైద్యుడి సహాయంతో ముందుకు వచ్చి ఇన్ఫెక్షన్ అయినా కాలును శుభ్రం చేసి పూర్తిగా చికిత్స చేయించడం జరిగింది.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి:



**నారాయణపేట మేజర్ న్యూస్:** పేరపల్ల గ్రామనికి చెందిన హరీష్ (27 )అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన భీమేష్ ఇంట్లో శుక్రవారం రాత్రి అందాజా 11 గంటలకి ఉరివేసుకొని అనుమానాస్పద స్థితిలో మరణించినాడు ఇట్టి విషయంలో భీమేష్ కుటుంబ సభ్యుల మీద అనుమానం ఉందని హరీష్ తల్లి యశోదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ వాకిటి సత్యం



**మదనపురం మేజర్ న్యూస్:** మదనపూర్ మండలం లోని అజ్జకొల్లు గ్రామం లో డ్యామ్ చిన్న రాములు కుమారుడి వివాహం అదేవిదంగా బాదం లక్ష్మి నారాయణ పెద్ద కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వ ధ ూ వ ర ు ల న ు ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ వాకిటి సత్యం.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కురువ నరసింహులు, రాములు గౌడ్, పరశురాం రెడ్డి, కుర్వ రాములు ,గుగ్గిల వెంకటన్న, మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి ....మేశారు



(మొదటిపేజీ తరువాయి)

ఆరోపణలను మునిసిపల్ అధికారులు మున్సిపాలిటీ పై మచ్చను తీసుకొస్తున్నారని కనీసం మున్సిపల్ అధికారులు చేసే అవినీతిలో సంబంధిత కౌన్సిలర్లు ప్రశ్నించకపోవడం చాలా చిత్రవిచిత్రాలకు గురవుతుందని ప్రజలు కౌన్సిలర్ల ను ప్రశ్నిస్తున్నారు. ఏకంగా కాళీ ప్రదేశాలలో వేసిన గడ్డివాముకు అధికారులు ఇంటి నెంబర్ ఇవ్వడం ఎంతవరకు స బాబు అని సంబంధిత కౌన్సిలర్లను ప్రజలు ప్రశ్నించడం జరుగుతుంది. లక్షలు వేచించి వాస్తవంగా గృహాలు నేర్పించుకున్న పేదవారికి ఇంటి నంబరు ఇవ్వకుండా నీకు ఇంటి నెంబర్ ఇస్తే నాకు ఎంత ఇస్తావు అనే ధోరణిలో అధికారులు తహతహలాడుతున్నారని కొంతమంది ఇల్లు నిర్మించుకున్న బాధితులు అధికారులపై ఆరోపణలు చేస్తు మండిపడుతున్నారు. ఏకంగా కొంతమంది సిబ్బంది నేరుగా గృహాలు నిర్మించుకున్న వారిని పెద్ద మొత్తంలో లంచాలు అడుగుతూ డబ్బులు తీసుకొని ఇంటి నెంబర్లు ఇవ్వకుండా చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు అధికారులపై వెలువెత్తుతున్నాయి. ఆయా మున్సిపల్ కౌన్సిలర్లు కూడా ఆయా కాలనీలలో వాస్తవంగా గృహాల నిర్మించుకున్న పేదవారికి ఇంటి నెంబర్లు ఇప్పించాల్సిన బాధ్యత కౌన్సిలర్ల పై ఎంతైనా ఉందని ఆరోపణలు వస్తున్నాయి.

**– ఒక వ్యక్తితో 30,000 డిమాండ్ చేసిన అధికారి :** అలంపూర్ మున్సిపాలిటీలోని ఓ వార్డులో వాస్తవంగా పేద వారు గృహాన్ని నిర్మించుకొని వాటికి ఇంటి నెంబరు ఇవ్వాలని ఆ వ్యక్తి సంబంధిత అధికారికి దరఖాస్తు చేసుకున్నాడు. ఆ కాలానికి సంబంధించిన ఓ అధికారి 30 వేల రూపాయలను డిమాండ్ చేశారని 30 వేల రూపాయలు ఇస్తే నీకు ఇంటి నెంబరు కేటాయించే విధంగా చేస్తానని బాధితునికి చెప్పడంతో గృహం నిర్మించుకున్న వ్యక్తి నేను అంత ఇవ్వలేను అని మీకు ఎందుకు ఇవ్వాలని ఆ అధికారిని ప్రశ్నించడంతో అధికారి నాకు డబ్బులు ఇస్తే నీకు ఇల్లు కేటాయిస్తానని గత సంవత్సరం నుండి నూతన గృహానికి ఇంటి నెంబర్ ఇవ్వకుండా వేధిస్తున్నాడని ఆ బాధితుడు ఆ అధికారిపై మండిపడుతున్నాడు. మున్సిపాలిటీలోని ఆ కాలంలో నూతన గృహాన్ని నిర్మించుకున్న బాధితునికి మున్సిపాలిటీ నుండి ఇప్పటివరకు గృహాన్ని కి సంబంధించిన ఇంటి నెంబర్ రాకపోవడంతో బాధితుడు లబోదిబోమంటున్నాడు. గృహాలకు ఇంటి నెంబర్లు కేటాయించకపోవడం చాలా బాధాకరమని కాళీ ప్రదేశాలలో గడ్డివాములకు ఇంటి స్థలాలు కేటాయిస్తూ అధికారులు లంచాల అవతారం ఎత్తుతున్నారని ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులు ఎలాంటి సేవలు చేయకుండా ఎవరు డబ్బులు ఇస్తే వారికి పనులు చక్కబెడుతున్నారని ఆరోపణలు మున్సిపల్ అధికారులపై దండిగా వెల్లువెత్తుతున్నాయి. ఏడవ వార్డులోని ఓ వ్యక్తికి గత 40 సంవత్సరాల కేటాయించిన 21-31 ఇంటి నెంబర్ను అట్టి ఇంటికి కేటాయించకుండా ఇదే నెంబర్ను ఖాళీ ప్రదేశంలో ఉన్న గడ్డివాముకు అధికారులు కేటాయించి అక్కడ గతంలో గృహం కట్టారని అది శిథిలావస్థకు చేరుకున్నదని అధికారులు సృష్టించి నెంబర్ను ఇవ్వడం ఏమిటని అధికారులను ప్రశ్నిస్తున్నారు. గత 40 సంవత్సరాల నుండి ఆ ప్రదేశంలో ఎలాంటి గృహం లేదని అక్కడ లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు అధికారులు సృష్టించి మాయాజాలంతో ఇంటి నంబరు కేటాయించడం ఎంతవరకు సభావని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు.




**– మున్సిపాలిటీలో అవినీతి మాయజాలాలు :** అలంపూర్ మున్సిపాలిటీలో అవినీతి మాయాజాలాలుగా కొంతమంది తయారై మున్సిపాలిటీలో ఏ పని చేయించాలన్న మేము చేయిస్తామని కొంతమంది అధికారులు లంచాలు పుచ్చుకొని మునిసిపాలిటీలో కానీ పనిని కూడా చేయిస్తున్నారని ఆరోపణలు కొంతమంది అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా ఇల్లు నిర్మించుకున్న ప్రజలకు ఇంటి నెంబర్లు వాటికి సంబంధించిన డాక్యుమెంటును పరిశీలించి ఆ ప్రదేశంలో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటి నెంబర్ కేటాయించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఎంతైనా ఉంది. కానీ ఆలంపూర్ మున్సిపాలిటీలో మాత్రం అధికారులు తమ ఆడిందే ఆట పాడిన పాటగా కొంతమంది తయారవుతూ ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు సృష్టిస్తూ నిధులు నిర్వర్తిస్తున్నారని ఆ ప్రదేశంలో గృహం నిర్మించుకున్నారా లేదా అనే విషయాన్ని అధికారులు ఆ ప్రదేశానికి వెళ్లి వాటిని పరిశీలించాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్న అవన్నీ పక్కనపెట్టి ఏ పనైనా మేము చేస్తాములే అక్కడికి రావాల్సిన అవసరం లేదులే అనే ధోరణి అధికారులు విధులను నిర్వర్తిస్తూ మున్సిపల్ లో పనులను పూర్తి చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

**– జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువు :** అలంపూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న పనులను అధికారులు నిర్వర్తిస్తున్న విధులను జిల్లా అధికారులు పర్యవేక్షణ చేసి జరుగుతున్న తప్పులను చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఎంతైనా ఉందని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా అధికారులు అలంపూర్ మున్సిపాలిటీ పై పర్యవేక్షణ లేకపోవడం చాలా బాధాకరంగా ఉందని అలంపూర్ మున్సిపల్ ప్రజలు జిల్లా అధికారులపై ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలపై జిల్లా అధికారులు పర్యవేక్షించి ప్రజలతో సంబంధాలు ఉండే విధంగా ప్రజలకు కావలసిన పనులను చేసే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆలంపూర్ మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీలో కొంతమంది అధికారులు తూతూ మంత్రంగా నిధులు నిర్వర్తిస్తూ విధులకు వస్తున్నారని అట్టి వారిపై కూడా జిల్లా కలెక్టర్ నిఘా ఏర్పాటు చేసి సక్రమంగా విధులకు రాని వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇన్చార్జి కమిషనర్ను మంజుల ను ఫోన్లో వివరణ కోరగా ఆమె ఫోను లిఫ్ట్ చేయలేదు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## - ఏఐపికేఏంఎస్ రైతు సంఘం డిమాండ్




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు 12 వేయిల రూపాయల జీవన భృతి చెల్లించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు సలీం , ప్రశాంత్ అన్నారు . ఆదివారం నారాయణపేట భగత్ సింగ్ భవన్ లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు . కార్మికులకు నెలకు నాలుగు వెయిలు రూపాయలు ఇవ్వాలని , అసరా పెన్షన్ లను 4 వేయిల రూపాయలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం హామీలు నెరవేర్చకుంటే హామీలపై ఈ నెల 30 నుండి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

**బహిరంగ ప్రకటన**

జుర్రు చంద్రయ్య, తండ్రి జుర్రు బాలయ్య గ్రామము పాలకొండ జిల్లా మహబూబ్నగర్ చెందిన వ్యక్తి భూమి సర్వేనెంబర్18 - రు 1లో 0.1350 విస్తీర్ణం గలదు విక్రయించడానికి భూమి సిద్ధంగా ఉన్నది. ఇట్టి భూమిని మహబూబ్ నగర్ కు చెందిన బలరాం తండ్రి దేవరాం, హీర్యా నాయక్ తండ్రి పుల్య నాయక్ వారు ఇష్టపూర్వకంగ కొనడానికి వారు ముందుకు వచ్చారు. పైన తెలిపిన భూమికి ఎలాంటి తగాదాలు కోర్టు సమస్యలు ఉన్న ఈ కింది నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని వారు కోరుచున్నారు. అదేవిధంగా ఎవరైనా మాభూమిఅన్ని వచ్చి దగాదాలు చేస్తే మేము సహకరించము అట్టి భూమిని మేము కొనుగోలు చేసుకుని రిజిస్టర్ చేసుకుంటాము. మాపై దయచేసి తెలిపిన మా ఫోన్ నెంబర్లు కు ఫోను చేసి సహకరించాలని కోరుచున్నాము.
9545921202, 990662215

సూర్య
www.suryaa.com
సోమవారం
18 నవంబరు 2024

## ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి 500 బోనస్ అందిస్తుంది

### వరి కేంద్రాలను పరిశీలించిన డి సి ఓ శంకరాచారి



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వం రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి మద్దతు ధర2,320 అందించి 500 బోనస్ అందిస్తుందని డి సి ఓ శంకరాచారి తెలిపారు . ఆదివారం మండలంలో ఉన్న అనంతపూర్, అంకిళ్ల ,వింజమూరు గ్రామాలలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను డి సి ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన రైతుల అకౌంట్లో 68 లక్షల రూపాయలు బోనస్ ఇంతవరకు జమ చేయడం జరిగిందని తెలిపారు. వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు వరి ధాన్యానికి తేమశాతం తక్కువ గా ఉండాలని తెలిపారు . రైతులకు కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకుండా ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యాన్ని విక్రయించవద్దని సూచించారు. మండలంలో వరి పంటలు పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, సీఈఓ శ్రీరామ్, సింగిల్ విండో డైరెక్టర్ గోపాల్ నాయక్, రైతులు సాయబన్న గౌడ్ , మల్లికార్జున్ గౌడ్, రాఘవేందర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



**లింగాల, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్ర గాయాలపాలైన సంఘటన ఆదివారం మండల కేంద్రమైన లింగాల శివారులో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నంపల్లి గ్రామానికి చెందిన బాలస్వామి(35),రాములు (50) వీరిద్దరిది మోటార్ సైకిల్ పై లింగాల నుండి చెన్నంపల్లి గ్రామానికి ప్రధాన రహదారిపై వెళుతుండగా లింగాల శివారులో బైకు అదుపు తప్పి పక్కన ఉన్న గోతిలోకి దూసుకెళ్లి కింద పడడంతో వీరిద్దరికీ తలకు బలమైన గాయాలయ్యాయి. ఇద్దరికీ ముక్కు నుంచి రక్తం కారినట్లు గుర్తించారు. అపస్మారక స్థితిలో ఉన్న వీరిద్దరిని లింగాల అంబులెన్స్ లో ప్రథమ చికిత్స అందిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రి కి లింగాల 108 ఇబ్బంది ఈఎంటి లక్ష్మణ్, పైలెట్ ఖాజా తరలించారు. ఎటువంటి పిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## రైల్వే బోర్డు సభ్యుడిగా అచ్చంపేట వాసి ధర్మనాయక్ నియామకం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం పోలిశెట్టి పల్లి గ్రామానికి చెందిన ధర్మనాయక్ రైల్వే బోర్డు సభ్యుడుగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సాయంత్రం రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ధర్మనాయక్ గతంలో పోలిశెట్టి పల్లి గ్రామ సర్పంచ్ గా, బల్మూరు మండల జడ్పిటిసి గా పనిచేశారు. రైల్వే బోర్డు సభ్యుడుగా ఆయన నియామకం పట్ల పలువురు నలమల ప్రాంతవాసులు తమ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మనాయక్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సగర సంఘం నూతన కమిటీలు ఎన్నిక....





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి సగర సంఘం నూతన కమిటీలను ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బల్మూరు సుధాకర్, కోశాధికారి పడకంటి రాజు హాజరయ్యారు, టౌన్ అధ్యక్షులు గా రొట్టె రాజు సాగర్, ప్రధాన కార్యదర్శి గా కల్లె పల్లి జంగయ్య సాగర్, కోశాధికారి గా వావిలాల యాదగిరి సాగర్, అదేవిధంగా మండల అధ్యక్షులుగా వావిలాల సురేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి గా వావిలాల హరికృష్ణ సాగర్, కోశాధికారి వావిలాల శ్రీనివాసులు సాగర్, అదేవిధంగా యువజన సంఘం అధ్యక్షులుగా బూర్గుల భరత్, గౌరవ అధక్షులు గా వేముల తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శిగా నరేష్, ఉపాధ్యక్షులుగా వావిలాల శ్రీకాంత్, కోశాధికారిగా మెరుగు అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శిగా నర్లకంటి శ్రీధర్, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, సగరులు అన్ని రంగాల్లో రాణించాలని, సగర సంఘం బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో వావిలాల భీమయ్య, చేగూరి దుర్గయ్య, చిరంజీవి వెంకటరమణ, దామోదర్, చేగురి సత్యం, నరేష్, భాస్కర్,సుధాకర్, జంగయ్య, వెంకటేష్, తిరుపతయ్య, సగర సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## ఖాకీ కాఠిన్యం మాటున కారుణ్యం మఫ్టీలో ఉన్న ఏఎస్ఐ మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ల ఔదార్యం





**మహబూబ్ నగర్ క్రైమ్ మేజర్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గ్రూప్-3 పరీక్ష రాసెందుకు వచ్చిన ఓ విద్యార్థిని పరీక్ష సమయానికి కొన్ని క్షణాలు మాత్రమే ఉండటం తో పరుగులు పెడుతూ కేంద్రం సమీపం లో చేరుకొని .. శక్తి లేక నీరసంతో కేంద్రానికి పది అడుగుల దూరంలో కింద పడబోతుండగా.. ఆపన్న హస్తం లా ముఫ్తిలో ఉన్న స్పెషల్ బ్రాంచ్ %ూూ×% వెంకట్రములు ఆమెను కిందపడకుండా మెరుపువేగంతో కాపాడారు. మరోవైపు పరీక్ష కేంద్ర గేట్లు మూసివేస్తుడం తో ఆమెను కేంద్రం లో పంపించి మహిళా పోలీస్ లతో మంచినీటిని అందించారు. ఇంకో అభ్యర్థిని కూడా ఒక పరీక్ష కేంద్రానికి బదులు ఇంకో పరీక్షా కేంద్రానికి వచ్చి టెన్షన్ పడుతుంటే అది గమనించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య %ఎజ%1369 సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్చడం జరిగింది. ఒక్క క్షణం ఆలస్యం అయిన ఆ అభ్యర్తులు పరీక్ష రాసే అవకాశం కోల్పోయెవారూ. పరీక్షా కేంద్రం లోపలి వెళ్ళిన ఒక నిమిషం తేడాతో అధికారులు గేట్లు మూసివేయడం జరిగింది. 9.30 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులను అధికారులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పోలీస్ లు అంటేనే కాఠిన్యం అంటారు.. కాని వారిలో కాఠిన్యం మాటున కరుణ దాగి ఉంటుందని ఈ ఘటన కళ్లకు కట్టింది. వీరి ఇరువురి సేవలు ప్రశంసనీయమైనవి. అభ్యర్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సహాయ చర్యలు అత్యంత ముఖ్యమైనవి. స్పెషల్ బ్రాంచ్ %ూూ×% వెంకట్రములు మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య (%ఎజ% 1369) లాను ప్రశంసించిన మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్.

# మాదిగలను నమ్మించి మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.

- వర్గీకరణ ద్వారానే మాదిగల భవిష్యత్.
- సుప్రీం కోర్ట్ తీర్పు ను వెంటనే అమలు చేయాలి.
- ఎమ్మెస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను నమ్మించి మోసం చేశారని వర్గీకరణ ద్వారానే మాదిగలగ భవిష్యత్తు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు సంధ్య కార్తీక్ మాదిగ అన్నారు అచ్చంపేట పట్టణంలోని బాబు జగ్జివన్ రామ్ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాదిగలతో తియ్యగా మాట్లాడి,మాదిగలపట్ల ఎంతో ప్రేమ ఉన్నట్లు నటిస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నాడని అన్నారు.ఆగస్ట్ 1న సుప్రీం కోర్టు ఎస్సి ఉప వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చిందని,సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన అర్ధగంటలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలోనే వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. తెలంగాణలో ఏ నోటిఫికేషన్ వచ్చిన వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీలో హామీ ఇచ్చారు. కానీ రెండు నెలలు తిరుగక ముందే మాట మార్చిన రేవంత్ రెడ్డి మాదిగలకు ద్రోహం చేశారు అని విమర్శించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం వర్గీకరణలో మొట్టమొదటి రాష్ట్రం అయితదని మాదిగలు ఎంతో సంతోషించారు అని అన్నారు.రేవంత్ రెడ్డి చేస్తున్న నమ్మక ద్రోహాన్ని మాదిగ జాతి సహించదు అని హెచ్చరించారు. విద్యా శాఖ తన పరిధిలోని ఉన్నది ఎస్సీ వర్గీకరణ మీద మాట ఇచ్చి తన శాఖ పరిధిలోనే 11 వేలకు పైగా టీచర్ పోస్టులను ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకున్నా నిర్ణయానికి వ్యతిరేకంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను తకక్షణమే సస్పెండ్ చేయాలని రేవంత్ రెడ్డి నీకు రాజకీయ భిక్ష పెట్టిందే మాదిగలు అలాంటి మాదిగల రుణం తీసుకోవాలి అంటే తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి పదవి కాపాడుకోవడం కోసం మాదిగలకు అన్యాయం చేయడం తగదని, ఒక జాతికి న్యాయం చేయడం కన్నా ముఖ్యమంత్రి పదవీ కాపాడుకోవడమే ఎక్కువా...? మల్లిఖార్జున్ ఖర్గే,కొప్పుల రాజును చూసి సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నాడని, రాష్ట్రంలోని మాల ప్రజాప్రతినిధులకు తలొగ్గి ఉద్యోగాలు దోచి పెట్టే కార్యక్రమానికి పూనుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవటానికి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి బుక్కపురం మహేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాచారం వెంకటేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు అనిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్, ప్రవీణ్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలోత్సవాల జాతర గోడ పత్రిక విడుదల....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని కురుమిద్ద రోడ్డులో ఉన్న రాయల్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 19న బాలోత్సవాల జాతర నిర్వహిస్తున్నట్లు బాలోత్సవాల కమిటీ కన్వీనర్ చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారోత్సవాల రాష్ట్ర కమిటీ కార్యదర్శి సోమయ్య, నాయకులు వీరాంజనేయులు తదితరులతో కలిసి చెన్నయ్య ఆదివారం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో బాలోత్సవాల జాతర గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తి, మానవీయ విలువలను పెంపొందించడం కోసం బాలోత్సవాల జాతర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి బాలలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని చెన్నయ్య కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు ఏపీ మల్లయ్య, లక్ష్మణ మూర్తి , ఖాదపాషా, వెంకటేశ్వర్లు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చిన్నయ్య , విజయకుమార్, ఎల్లయ్య, చంద్రశేఖర్, నరసింహ, ఎల్లయ్య గౌడ్ అంజయ్య, వెంకటయ్య, ప్రజాసంఘాల నాయకులు కిషోర్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గండీడ్ మేజర్ న్యూస్:** మహమ్మదాబాద్ మండలం లింగాయపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మహమ్మదాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం. నారాయణతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సన్న వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మానిటరింగ్ ఆఫీసర్ వీరభద్రయ్య,మాజీ సర్పంచులు నీరటి లక్ష్మయ్య, నీలేష్ నాయక్,రైతులు పాల్గొన్నారు.

## నేడు వనగంటి ఈశ్వర్ సంస్మరణ సభ

**పాలమూరు మేజర్ న్యూస్ :** సీపీఐఎం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ వనగంటి ఈశ్వర్ 4వ వర్ధంతి సభ నేడు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 5 గంటలకు సీపీఎం జిల్లా కార్యాలయంలో ఉంటుందని పార్టీ సభ్యులు, నాయకులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనీ వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివకుమార్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ పుట్టి ఇదప్ప ఎస్సి సెల్ జిల్లా యువనాయకుడు అభిలాష్ దామరగిద్ద మండల పరిధిలోని వివిధ శుభా వివాహకార్యక్రమంలో పాల్గొని ఆయా గ్రామాల్లో నూతన వధూ వరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ శరణప్ప జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శరణ్ నాయక్ మైనార్టీ జిల్లా నాయకులు ఖాజా బాపన్ పల్లి మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ తది తరులు పాల్గొన్నారు.

## కేశవ్ కరటే అకాడమి విద్యార్థులకు అవార్డులు



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన.ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో నారాయణపేట పట్టణం మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న రీత్విక్.స్టేట్ ఫస్ట్ .స్రవంతి. శివ శంకర్ ఆనంద్ లు ఫస్ట్ ప్లేస్ లో మెడల్ పొందారు. బ్లాక్ బెల్ట్ స్టూడెంట్ ఆరాధ్య సెకండ్ ప్లేస్ లో మెడల్స్ సాధించినట్లు కరాటే మాస్టర్ అశోక్ తెలిపారు.

## మొదటి రోజు గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతం
## 1670 మంది గైర్హాజర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన టీజీ పి ఎస్సీ గ్రూప్ 3 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.గ్రూప్ -3 పరీక్షల్లో భాగంగా ఆదివారం ఉదయం జరిగిన పరీక్షలో మొత్తం 13 పరీక్షా కేంద్రాలలో 4024 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 2353 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. 1671 మంది గైర్హాజరు అయ్యారు. అలాగే మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 4024 మంది అభ్యర్థులకు గాను 2354 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, 1670 మంది అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. జిల్లాలో కలెక్టర్ ,ఎస్పి పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి.

# వనపర్తి జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. ఆదివారం గ్రూప్-3 పరీక్షల సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అనూస్ హై స్కూల్, ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్, నర్సింగాయ పల్లి లోని డిగ్రీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి సందర్శించారు. పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఎవరినీ మొబైల్ ఫోన్ అనుమతించవద్దని, పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.గ్రూప్-3 పరీక్ష కోసం జిల్లాలో మొత్తం 31 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. పేపర్ 1 పరీక్ష కోసం మొత్తం 8,312 మంది అభ్యర్థులు జిల్లాలో పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా.. 4,612 మంది హాజరయ్యారన్నారు. 3,700 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు గ్రూప్-3 పరీక్ష రీజనల్ కోఆర్డినేటర్ రామ్ నరేష్ యాదవ్ తెలిపారు. పేపర్ 2 పరీక్షకు 4611 మంది హాజరయ్యారన్నారు. 3,701 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరు అయినట్లు తెలిపారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గ్రూప్-3 పరీక్షల కేంద్రాల వద్ద పోలీస్ గట్టి బందోబస్తు





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో జరుగుతున్న గ్రూప్-3 పరీక్షల సందర్భంగా ఆదివారం భారీ బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు సిబ్బంది, విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు డీఎస్పీ నల్లపు లింగయ్య భద్రతపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేడు కూడా పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్-163 (144)సెక్షన్ అమల్లో ఉంటుందని పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎవరు గుంపులు గుంపులుగా ఉండరాదని, ప్రత్యేకంగా పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రం చుట్టూ 360 డిగ్రీలలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల్లోనికి అభ్యర్థులు, చీఫ్ సూపర్డెంట్స్, అబ్జర్వర్లకు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉందని, పోలీసులు ఎవరు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరాదని గేటు దగ్గర అప్రమత్తంగా ఉండి ప్రజలు ఎవరు గుమి కూడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసి అక్కడనే వాహనాలు దూరంగా ఉంచాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద విధులు నిర్వహించే వారు అప్రమత్తంగా ఉండాలని తమ కేటాయించిన దగ్గర ఉండి పరీక్ష పూర్తయ్య వరకు మరియు పేపర్లు రిటర్న్ వెళ్లే వరకు అక్కడే విధుల్లో ఉండాలని తెలిపారు. అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోనికి పంపేటప్పుడు గేటు దగ్గర క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని సూచించారు.

# టీజీ పిడీ అసోసియేషన్ తాత్కాలిక అధ్యక్షుడిగా దూమర్ల నిరంజన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** హైదరాబాదులో ఆదివారం జరిగిన టీజీ పెటా రాష్ట్ర సమావేశంలో మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ధూమర్ల నిరంజన్ ను తాత్కాలిక అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అన్ని జిల్లా అధ్యక్షుల కార్యదర్శుల అభిప్రాయం మేరకు వ్యాయామ ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కొరకు తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం(టీజీ పెటా) ను టిజీ పీడీ పెటా సంఘంగా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాత్కాలిక కమిటీ ఆధ్వర్యం లో రాష్ట వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కమిటి లు వేసి త్వరలో నూతన రాష్ట కమిటి ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.జిల్లాకు చెందిన దుమార్ల నిరంజన్ (జడ్పీహెచ్ఎస్ వల్లూరు- మహబూబ్నగర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా నిరంజన్ యాదవ్ (జడ్పీహెచ్ఎస్ బిజినాపల్లి, నాగర్ కర్నూల్ ) సంయుక్త కార్యదర్శి గా రమణ (జడ్పీహెచ్ఎస్ కోటకొండ- నారాయణపేట) లను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య పట్ల అభిమానాన్ని చాటుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అంటే ప్రజల మనిషి రాజకీయాలకు అతీతంగా పనిచేసే వ్యక్తని కితాబిచ్చారు కీర్తిశేషులు డాక్టర్ బాలకిష్టయ్య కుటుంబ సభ్యులు వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ సత్య సాయిబాబా మందిరంలో ఇటీవల జరిగిన డాక్టర్ బాలకిష్టయ్య శత జయంతి ఉత్సవాలకు బాలకిష్టయ్య కుమార్తె ఎంగం పల్లి ఉదయ్ శ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహాన్ని పునర్నిర్మించి, రంగులు వేయించి పూలమాలతో అందంగా తీర్చిదిద్దాలని స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని కోరినట్లు ఆమె తెలిపారు ఇందుకు సానుకూలం స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య విగ్రహాన్ని ఎంతో అందంగా తీర్చిదిద్దారని... మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఎంతో బిజీగా ఉండి అక్కడ పనిచేసే క్రమంలోను ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించారని ఆమె పేర్కొన్నారు అడిగిందే తడవుగా అన్ని ఏర్పాట్లు చేసి విగ్రహాన్ని పునర్నిర్మించిన ఎమ్మెల్యే కు కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆమె తెలిపారు.

# లెజెండరీ,ఎక్సలెన్సీ అవార్డులకు దరఖాస్తులకు ఆహ్వానం



**అమరచింత, మేజర్ న్యూస్:** భారత మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ అబ్దుల్ కలాం, స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ ల జయంతిని పురస్కరించుకొని సమాజంలోని ప్రతి రంగంలో నిత్యం అనేకమంది చేస్తున్న నిస్వార్థ సేవలకు గుర్తింపుగా లెజెండరీ, ఎక్స్ లెన్సీ అవార్డులను అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజింగ్ ఆధ్వర్యంలో అందజేస్తున్నామని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని విలేకరులతో తెలిపారు.. ఈ సందర్భంగా సరోజినమ్మ మాట్లాడుతూ సామాజిక సేవలో పేరుగాంచిన పలువురు ప్రముఖులు సామాజిక సేవకులు, ఎన్జీవోలు, పారిశ్రామికవేత్తలు, సంఘసంస్కర్తలు, నాయకులు, రచయితలు, డైరెక్టర్లు, డాక్టర్లు, వివిధ కళాకారులు, విద్య, వైద్య, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, జ్యోతిష్య వాస్తు నిపుణులు, సినీ ఆర్టిస్టులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తదితర రంగాలకు చెందిన వారందరికీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం యొక్క 93వ జయంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాదులోని రవీంద్రభారతిలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈమె తెలిపారు. ముఖ్య అతిథులుగా సినీ హీరోలు సుమన్, భానుచందర్, హీరోయిన్ గీతా సింగ్, జబర్దస్త్ చిట్టిబాబు వారి చేత అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ పురస్కారాల కోసం అర్హత లను పూర్తిగా వివరిస్తూ ఈ నెల 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని సరోజినమ్మ కోరారు. పూర్తి వివరాలకై మొబైల్ నెంబర్ 6302908528 సంప్రదించాలని ఆర్గనైజర్ డాక్టర్ సరోజనమ కోరారు.

# స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలి : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని, గెలిచినవారు ఓడిన వారిని.. హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ వారు నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెదరేషన్ కప్ 2024 చాంపియన్ షిప్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ పోటీ కార్యక్రమంలో విజేత లుగా నిలిచిన విద్యా ర్థుల కు మెడల్స్, సర్టిఫికెట్లను వా రికి అంద జేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలువు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిన్ స్విమ్మింగ్ జనరల్ సెక్రటరీ దినేష్ రాజారియా, బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ డైరెక్టర్ విజయ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బల్ రెడ్డి, బౌరంపేట్ కౌన్సిలర్లు నాచారం మురళి యాదవ్, విష వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, నిర్వాహకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా కార్తీక వనభోజనాలు : శ్రీశైలం గౌడ్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్తీక వనభోజన ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీక వనభోజనాలు కోలాహలంగా జరుగుతున్నాయని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హెచ్ఎంటి కాలనీ లోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వి.ఎం.ఆర్ కావు సేవా సమితి వారి ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక వనభోజనం కావు కులసంఘం ఐక్యతను చాటిందన్నారు. ఇతర కులాల మాదిరి కావు కులస్థులు అన్ని రంగాలలో ముందుండాలని పిలువునిచ్చారు. ఏదైన సమస్య వచ్చిన అందరు కలిసికట్టుగా పోరాటం చేయాలని శ్రీశైలం గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లింగం రవి బిఎస్ఎన్ మూర్తి, వైస్ ప్రెసిడెంట్, ఎస్ అర్జున్, చిన్న మణికంత, కోట సుధాకర్, కోట రామ్మోహన్, సతీష్, కిషోర్, వెంకట్, కావు సంఘ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహా అన్నకూట్ మహోత్సవ్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద, భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల

- సత్యం శివం సుందరం గౌ నివాస్‌లో నిర్వహించబడింది
- ధర్మమాజ్ రాంఖా 84 సంవత్సరాల వయస్సులో ఉన్న వన్-మ్యాన్ ఆర్మీ ఇప్పటికీ అదే పాత ఉత్సాహంతో మరియు స్ఫూర్తితో ఆవులకు సేవ చేస్తున్నాడు, 6000 పైగా ఆవులకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వాటిని రాచరికంగా చూస్తాడు, వాటికి గౌరవప్రదమైన జీవితాన్ని ఇస్తున్నాడు





హైదరాబాద్, మేజర్‌న్యూస్: దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద మరియు భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల (ఆవు ఆశ్రయం) సత్యం శివం సుందరం గౌ నివాస్ నగరంలో గగన్పహాడ్లోని ఉమ్దా నగర్లో మహా అన్నకూట్ మహోత్సవ్ నిర్వహించింది వేలాది మంది ఆవు ప్రేమికులు/జంతు ప్రేమికులు మరియు భక్తులు రోజంతా ఈ వేడుక పాల్గొన్నారు అన్నకూట్ పండుగను కొత్త ఆరంభంగా జరువుకుంటారు. 'అన్నకూట్' యొక్క సాహిత్యపరమైన అర్థం ఆహార పర్వతం. ఇది దేవునికి ఆహార నైవేద్యాన్ని మరియు దానిని తయారు చేయడంలో ఉన్న ప్రేమ మరియు భక్తిని సూచిస్తుంది. ఎంతో ప్రేమతో, భక్తితో తయారుచేసిన అనేక రకాల ఆహార పదార్థాలను భగవంతుడికి సమర్పించారు.ఏ సందర్భంగా పండిట్ శ్రీ హరిశ్చంద్రజీ కులకర్ణి మహాలక్ష్మి పంచకుండియ మహాయజ్ఞం నిర్వహిఒచారు, శ్రీ అనిరుద్ధ్జీ మధురమైన భజనలు ఆలపి ఒచారు .గోశాలను 24 సంవత్స రాల క్రితం 84 ఏళ్ల శ్రీ ధర్రమాజ్ రాంఖా స్థాపించారు. నగల వ్యాపారానికి స్వస్తి పలికి , గోవుల సంరక్షణకు తన జీవితాన్ని అంకితం చేశారు. ఇది 8 ఎకరాల స్థలంలో ఉన్న 6000 కంటే ఎక్కువ ఆవులు, దూడలు మరియు ఎద్దులకు (అన్నీ కబేళాల నుండి రక్షించబడ్డాయి) ఆశ్రయం కల్పిస్తుంది, 80, 000 చదరవు అడుగుల షెడ్లలో ఈ ఆవులు ఉన్నాయి. దీనికి రెండు గౌశాలలు ఉన్నాయి- గగన్పహాడ్లో సత్యం శివం సుందరం గౌ నివాస్ మరియు బుర్జుగడ్డ వద్ద సత్యం శివం సుందరం గౌకేంద్ర. ఇక్కడి గోవులకు రాజభోగాలు ఇస్తారు. వాటి పాలను దూడలకు వదిలివేస్తారు . ఆవు పేడను రైతులకు జీవ ఎరువుగా చాల సరసమైన ధరకు అందజేస్తారు.ఇది మొత్తం భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న ఆవు ఆశ్రయం. వీరి సంరక్షణకు 100 మందిని నియమించగా, నెలకు రూ.70 లక్షలు రన్నింగ్, మెయింటెయిన్కు వెచ్చిస్తున్నారు. 84 ఏళ్ల ధరమ్ రాజ్ రాంఖా ఒక వ్యక్తి సైన్యం, భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన జంతు గోవును రక్షించే లక్ష్యంతో, కబేళాల నుండి మృ్యాఎత్యువు దవడల నుండి రక్షించడం మరియు రెండు గోశాలలను నడుపుతూ, గత 24 సంవత్సరాలుగా 6000 ఆవులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. సూత్రప్రా యంగా, ధరమ్ రాజ్ రాంకా గత 24 సంవత్సరాలుగా పాదరక్షలు ధరించడం మానేశారు. చలికాలం లో సైతం పాదరక్షలు దహరించకుండా తిరుగుతూ ఉంటాడు, ఆటోలోనే ప్రయాణిస్తున్నాడు.



# పలు శుభకార్యాలకు విచ్చేయాలని ఎమెల్సీ శంభీపూర్ రాజుకి ఆహ్వానాల వెల్లువ



దుండిగల్ మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలు శుభ కార్యాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# మంత్రి శ్రీధర్‌బాబును మర్యాద పూర్వకంగా కలిసిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః మంత్రి దుద్దిళ్ల శ్రీ ధర్ బాబును వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన మంత్రి కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారని కార్పోరేటర్ తెలిపారు.

# బి.జె.పి.పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొన్న బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.జె.పి.పార్టీలో చేరేందుకు యువత ఎంతో ఉత్సాహంగా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని,నేటి పరిస్థితుల్లో దేశానికి శ్రీరామరక్షగా నిలిచేది కేవలం బి.జె.పి. పార్టీ ఒక్కటేనని,దేశానికి,దేశ ప్రజలకు రక్షణ కల్పిచేదికూడ బి.జె.పి.పార్టీయేఅని బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీ అన్నారు. ఆదివారం గుడిమల్కాపూర్ డివిజన్‌లోని భోజగుట్టలో పార్టీ తరపున ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేవర వంశీ ప్రత్యేకంగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనిల్,విజయ్ లతోకల్సి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కేవలం మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు,మైనార్టీల గొంతెమ్మ కోర్రేలు తీర్చేందుకు ఏమాత్రం వెనుకడుగు వేయదని, అదే బి.జె.పి. పార్టీ అలా కాదని, కేవలం దేశ రక్షణ,ప్రజల భద్రతను పట్టించుకుంటుందని ఆయన గుర్తు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడి లక్ష్యం కేవలం భారతదేశాన్ని విశ్వ గురువుగా తీసుకెళ్ళడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన చెప్పారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధినేతలు ఇష్టంవచ్చిన విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని,వీరి వ్యాఖ్యలపట్ల దేశ ప్రజలుసైతం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కల్సిన పలు జంతు సంరక్షణ సంస్థల ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాజ్‌భవన్‌లోని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారి కార్యాలయానికి శనివారం నగరానికి చెందిన పలు జంతు సంరక్షణ సంస్థల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మనుకల్సి ప్రత్యేకంగా తలకు పగిడి ధరింపజేసి, గోమాత మెమోంటోను అందజేసి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మనుకల్సి సత్కరించిన వారిలో లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్‌మత్ పటేల్,మేనేజింగ్ ట్రస్టీ రిధేష్ జాగిర్దార్,భారతీయ ప్రాణి మిత్ర సంఘం అధ్యక్షులు జస్‌రాజ్ శ్రీశ్రీమల్,గోవాట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మురళీ మనోహర్ పల్లోడ్‌లు ప్రత్యేకంగా రాష్ట్ర గవర్నర్‌ను కలిసి,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్, ఇతర జంతు సంరక్షణ సంస్థలు జంతు సంక్షేమంకోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. గోమాతకోసం ప్రతి రోజు కనీసం ఒక రూపాయి ఆదా చేసేందుకు తమ సంస్త చురుగ్గా ప్రచారం చేస్తుందని, ఆవుపై ప్రేమ ఏంతమేరకు ఉందో జస్‌మత్‌పటేల్ వివరించారు. భవిష్యత్ తరాలకు ఆవును సంరక్షించే విషయాన్ని రాష్ట్ర గవర్నర్‌కు వివరించడం జరిగిందని జస్‌మత్ పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పరిసరాల్లో ఉన్న గోశాలను సందర్శించి, అక్కడి గోశాలలవారు ఏదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ప్రత్యేకంగా గోశాలలను సందర్శించాలని వారు రాష్ట్ర గవర్నర్‌ను కోరారు. గోవులకు గడ్డి మేత,మందులు మొదలైన వాటికోసం గోశాలలకు నిధుల సమకూర్చడంలో సహాయం చేయాలని ప్రతినిధి బృందం ప్రత్యేకంగా రాష్ట్ర గవర్నర్‌ను కోరారు. అందుకు రాష్ట్ర గవర్నర్ వెంటనే స్పందించి, జంతు సంక్షేమ సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు ఎంతో సంతృప్తిగా ఉన్నాయని,మరింత సేవలు అందించాలని, తాను త్వరలో గోశాలలను తప్పకుండా సందర్శిస్తానని గజంతు సంరక్షణ సంస్థల ప్రతినిధులకు తగిన హామీ ఇచ్చారు.

# కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీ శ్రీనివాస కాలనీ కార్యవర్గం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాస కాలనీ నూతన కార్యవర్గం ఏర్పరుచుకున్న సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ జిహెచ్‌ఎమ్‌సి కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో త్రీ ఫేస్ కరెంట్, డ్రైనేజీ లైన్, పార్క్ అభివృద్ధి, వీధి దీపాలు, రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు కార్పోరేటర్‌కు విన్నవిస్తు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీలోని ప్రతి సమస్యను ఒక్కొక్కటిగా ద శల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు చిత్రాంజన్, ఉపాధ్యక్షులు సైదులు, అరుణ, ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, ట్రెజరర్ రామ్‌నాయక్, జాయింట్ సెక్రటరీ చరణ్‌సింగ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శేఖర్, లీగల్ అడ్వైజర్ అమర్‌నాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రాంపుల్లారెడ్డి, రాంబాబు, వెంకటేశ్వర్లు, దేవయ్య, ఉత్సవ కమిటి చైర్మన్ మురళీధర్, వైస్ చైర్మన్ సాయిశ్రవణ్, దేవాలయ కమిటి చైర్మన్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ మల్లేశం, మాధవి జనరల్ సెక్రటరీ బుల్లయ్య, ట్రెజరర్ రామకృష్ణారెడ్డి, సెక్రటరీ శారద, జాయింట్ సెక్రటరీ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని కోకానట్ గ్రో అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై ఉప్పలపాటి శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని కోకానట్ గ్రో అసోసియేషన్ సభ్యులు తన దృాఎష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృాఎష్టికి తీసుకువెళ్లి, పీఏసీ ఛైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, మంజీర మంచినీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృాఎషిచేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కోకానట్ గ్రో అసోసియేషన్ సభ్యులు రాంకిషోర్, శ్రీనివాస్ రెడ్డి గంగరాజు యాదవ్, రాజశేఖర్ రెడ్డి, రవి, వివేకానంద రెడ్డి, ప్రసన్న, రాజేష్, సంతోష్, రవికిరణ్, రమేష్ రెడ్డి, రావెళ్ల, ఫణి బోహ, ఫణి రామ్, కరీం, శరత్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ స్కూల్‌గా ప్రతిష్టాత్మక 'జీ' అవార్డు అందుకున్న కిడ్జీ స్కూల్

## • దేశంలోని టాప్100 లో ఒకటిగా చందానగర్ కిడ్జి స్కూల్ • అవార్డు అందుకున్న స్కూల్ కరెస్పాండ్ అండ్ కోఆర్డినేటర్ జూహితేజ్వానీ,జితేందర్ తేజ్వానీ



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష హిల్స్ కిడ్జీ స్కూల్ కు అరుదైన గౌరవం దక్కింది.దేశంలోనే 2300 అధిక సెంటర్స్ తో కిడ్జి స్కూల్స్ కలిగి ఉన్న స్కూల్స్ లలోని 100 ఉత్తమ స్కూల్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన స్కూల్ లను ఎంపిక చేయగా చందానగర్ స్కూల్ కి అత్యుత్తమ నాణ్యమైన విద్య,బోధన,ఆట,పాటల్లో విద్యార్దులకు శిక్షణను అందిస్తున్నట్లు గుర్తించి ఉత్తమ స్కూల్ గా ఈ అవార్డును ప్రధానం చేశారు. శనివారం ముంబైలో జరిగిన కిడ్జీ స్కూల్ అవార్డుల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చందానగర్ కిడ్జి స్కూల్స్ కరస్పాండెంట్ అండ్ కోఆర్డినేటర్, జితేందర్ తేజ్వాని, జూహి తేజ్వాని లు హాజరై 'జీ' అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న కిడ్జీ స్కూల్ లల్లో చందానగర్ స్కూల్ ఒకటిగా నిలవడం తమకెంతో గర్వకారణంగా ఉందని కరస్పాండెంట్ అండ్ కోఆర్డినేటర్ జుహీ తేజ్వాని, జితేందర్ లు సంతోషం వ్యక్తం చేశారు.తమ కృాఎషి అంకిత భావానికి అవార్డు వరించిందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



మియాపూర్,మేజర్ న్యూస్ : 33 కేవీ ఫీడర్ మరమ్మతులు, విద్యుత్తు తీగల కింద చోట్ల కొమ్మల తొలగింపు ప్రక్రియలో భాగంగా 11 కేవీ బీకే ఎన్క్లేవ్ ఫీడర్ పరిధిలోని మదీనాగూడ సబ్స్టేషన్ల పరిధిలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మియాపూర్ విద్యుత్శాఖ ఏఏఈ ఓపిఎన్ ఒక ప్రకటనలో తెలిపారు. జె.పి నగర్, జనప్రియ వెస్ట్ సిటీ,కృాఎష్ణ సాయి ఎన్క్లేవ్,వెంకట లక్ష్మి నగర్, మక్తా మహబూబ్పేట ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు..

# సమ్మోహనంగా 'సాన్వి కలిత' ఏకపాత్రాభినయం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః చిన్నారి సాన్వి కలిత బాలల దినోత్సవం, కన్నడ భాషా దినోత్సవాలను పురస్కరించుకుని పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక పోటీల్లో పాల్గొంది. కిత్తూరు రాణిచెన్నమ్మ వలె ఏకపాత్రాభినయంతో సమ్మోహనం చేసింది. "నేను పన్నులు ఎందుకు ఇవ్వాలి?నా దేశపు మట్టిని నేను నీకు ఎందుకు ఇవ్వాలి?"-అని కిత్తూరు రాణి చెన్నమ్మ బ్రిటీష్ వారిని ప్రశ్నిస్తుంది.బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తన రాజ్యం నుండి పన్నులు వసూలు చేసే హక్కును సవాలు చేసింది. ఆమె స్వాతంత్ర్యాన్ని నొక్కిచెప్పింది.ఝాన్సీరాణివలె ప్రశ్నించింది. ఈ చిన్నారి ప్రముఖ రచయిత్రి జ్వలిత మనుమరాలు.నిరుపమ,చందన్‌ల తనయ.సాన్వి కలిత 5వ తరగతి చదువుతుంది. తన ఏకపాత్ర తో అబ్బురపరిచింది.

# ఘనంగా అమరావతి విద్యా సంస్థల వ్యవస్థాపకులు కోటేశ్వర్ రెడ్డి వర్ధంతి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అమరావతి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు స్వర్గీయ వి. కోటేశ్వర్ రెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా సీతాఫలమండి చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అమరావతి విద్యాసంస్థల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# స్వరం ఒక వరం..స్పీచ్ వర్క్‌షాప్ సీజన్ 10 విజయవంతం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః 'స్వరం ఒక వరం' శీర్షికన సురభి కళాక్షేత్రం 'వాయిస్,స్పీచ్' వర్క్‌షాప్‌ను 'అవర్ సాక్రిడ్ స్పేస్' లో నిర్వహించారు. ప్రముఖ నాటక దర్శక నిర్మాత గరికపాటి ఉదయభాను పాల్గొన్నారు. విదేశాల్లో ఇలాంటి వర్క్‌షాప్‌లు ఉంటాయని, మన విద్యావ్యవస్థలో కూడా ఈ అంశంపై సబ్జెక్టు ఉండాలని సూచించారు. వాచస్పతి అంబడిపూడి మురళీకృష్ణ మాట్లాడుతూ సాహిత్యపరిచయం మన స్వరాన్ని ఒక వరంగా మార్చుకునే స్ఫూర్తి అన్నారు.వర్క్‌షాప్ డైరెక్టర్ డా.సురభి రమేశ్ మాట్లాడుతూ సీజన్ 10కి ఈ వర్క్‌షాప్ చేరడం గొప్పవిషయమన్నారు. అవర్ సాక్రిడ్ స్పేస్ నిర్వాహకులు నయనతార, వాయిస్‌స్పీచ్ విద్యార్థులు, ఆర్‌జే స్వాతి బొలిశెట్టి హాజరయ్యారు. స్టోరీ టెల్లింగ్, పబ్లిక్‌స్పీకింగ్, స్టేజ్‌యాంకరింగ్, రేడియో, టీవీ ప్రజంటేషన్, పాడ్ కాస్టింగ్, న్యూస్ రీడింగ్, డబ్బింగ్..తదితర అంశాల్లో 30రోజుల పాటు శిక్షణ ఇచ్చారు ఈ వర్క్‌షాప్‌లో !వివిధ రకాలకు చెందిన నిపుణులు శిక్షణ ఇచ్చారు. బ్రీతింగ్ టెక్నిక్' వోకల్ ఎక్సర్‌సైజెస్, మాడ్యులేషన్, ప్రొనౌన్సేషన్, డిక్షన్ వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. 94904 23885కి మరిన్ని వివరాలకోసం సంప్రదించాలని ఆర్జే బొలిశెట్టి స్వాతి పేర్కొన్నారు.

## నూతన దాంపత్య జీవితంలో ఇరువురు సంతోషంగా ఉండాలి
## పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్, పెంటన్న యాదవ్



**కొత్తకోట మేజర్ న్యూస్ :** పెళ్లి అనే బంధం బంధు బాంధవ్యాలతో రెండు మనసులను కలిపే సంతోషాల వేదిక అని పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.జే బోయేజ్ , పెంటన్న యాదవ్ అన్నారు. ఆదివారం హైదరాబాద్లో జరిగిన మాజీ సర్పంచ్ అరుణ శ్రీనివాస్ కుమారుడి వివాహ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎన్.జే బోయేజ్, మాజీ మార్కెట్ యార్డ్ సభ్యులు పెంటన్న యాదవ్, సుభాష్, మోహన్ రెడ్డి, శ్రీరామ్, సాయిరాం, రాముల యాదవ్ పాల్గొని శుభాయమాయమైన కల్యాణ వేదికలో నూతన వధూవరుల జంటను ఆశీర్వదించారు. పెళ్లి అనే మూడుముళ్ల బంధంతో ఒకటయ్యే రెండు మనసులు నూతన దాంపత్య జీవితంలో పిల్లాపాపలతో కుటుంబ బాంధవ్యాలు పెంచుకుంటూ అంచలంచలుగా ఎదుగుతూ సంతోషంగా ఉండాలని భగవంతుని కోరుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎన్.జే బోయేజ్ , మాజీ మార్కెట్ యార్డ్ సభ్యులు పెంటన్న యాదవ్, సుభాష్, మోహన్ రెడ్డి, శ్రీరామ్, సాయిరాం , రాముల యాదవ్ మిత్రులు బంధువులు మొదలైన వారు పాల్గొన్నారు.

## బెల్ట్ గ్రేడింగ్ టెస్టులో ప్రతిభ చూపించిన కొత్తకోట విద్యార్థులు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టు గ్రేడింగ్ టెస్ట్ 40 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు. చక్కటి ప్రతిభ కనబరిచి విద్యార్థులు బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు. బేసిక్ మూమెంట్స్ కతస్ కిక్ లిఫ్టింగ్ మరెన్నో విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్ సాధించారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. వీరిలో ఎల్లో బెల్ట్ 10 ఆరెంజ్ 8 , బ్లూ 8, మెరూన్ 8 సీనియర్ బ్రౌన్ 6 విద్యార్థులు బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరాటే అకాడమీ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ అందించి అభినందించారు. మాస్టర్లను క్లబ్ సీనియర్ కరాటే మాస్టర్స్ ఎస్ వెంకటేష్ రఫీ ఖాద్రి ఇఫ్తార్ జాఫర్ సాదిక్ జి హరీష్ యాదవ్ ఇంతియాజ్ మంజునాథ్ పరమేష్ ఎండి రియాజ్ వడ్డే శివరాజ్ బి కురుమూర్తి యాదవ్ అంజి జే సుమ అనిత రెడ్డి మొహమ్మద్ జాంగిర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పశువైద్యశాల పట్టించుకోని అధికారులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కదుకుంట్ల గ్రామంలో ఉన్న పశు వైద్యశాల శిథిలావస్థకు చేరుకుంది ఈ పశువైద్యశాలలో ఇద్దరు వెటర్నరీ డాక్టర్లు పనిచేస్తున్నారు. ఎప్పుడు కూలుతుందో తెలియక భయం భయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కదుకుంట్ల పశువైద్యశాల గురించి ప్రభుత్వానికి ఎన్నోసార్లు అర్జీలు పెట్టుకున్న ప్రభుత్వం పట్టించుకోలేదని వనపర్తి మండల పశువైద్యాధికారి రాజేష్ కన్నా తెలిపారు. కదుకుంట్ల పశు వైద్యశాలలో పనిచేయడం భయంగా ఉందని ఎప్పుడు కోలుతుందో తెలియదని సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మరమ్మతులు చేపట్టి నూతన పశు వైద్యశాలను నిర్మించి పశువులకు సేవ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కదుకుంట వెటర్నరీ డాక్టర్ నాగరాజు కోరారు.

# గ్రూప్-3 పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్**





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఆదివారం గద్వాలలోని ఎస్ వి ఎం డిగ్రీ అండ్ పీజీ కాలేజి, గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ హై స్కూల్ కేంద్రాల్లో గ్రూప్ -3 పరీక్ష నిర్వహణను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో తరగతి గదులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఎంత మంది అభ్యర్థులు హాజరైనారు, గైర్హాజరు ఆయన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వారి ప్రశ్నాపత్రాల బుక్ లెట్స్, ఓఎంఆర్ షీట్స్ ను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు.పరీక్ష ప్రారంభానికి ముందే బయోమెట్రిక్ హాజరును పక్కాగా తీసుకున్నారో లేదోనని అడిగారు.ఏ ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీ చేసినట్లు అక్కడి అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి మొదటి రోజు పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై త్వరలో కార్యాచరణ

**- రైతులపై మధ్యవర్తుల మరియు కంపెనీల దోపిడిని అరికట్టాలి**
**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్**



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్నటువంటి రైతులపై ఆర్గనైజర్ల మరియు కంపెనీల దోపిడీ ఎక్కువైందని వెంటనే దీన్ని అరికట్టకపోతే త్వరలో ఉద్యమ కార్యచరణ చేపడుతున్నామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా గొంగళ్ళ రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జరిగిన సీడ్ పత్తి రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఆర్గనైజర్లు జీ.వో.టి ఫలితాలకై కేవలం శాంపిల్ మాత్రమే తీసుకెళ్లే వారని, సీడ్ సర్టిఫికేషన్ అధికారి పర్యవేక్షణలో మాత్రమే శాంపిల్ తీయాలని, వారి ఆధీనంలోనే విత్తనపత్తి ఉండాలని జీవోటి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పిదప కంపెనీలు మిగతా విత్తన పత్తి గింజలను తీసుకెళ్లాలని అన్నారు. అలాగే ఆర్గనైజర్లు జిన్నింగ్ పేరిట, ఇన్సూరెన్స్ పేరిట రైతులపై అధిక దోపిడి కి గురి చేస్తున్నారని సీ.సీ.ఐ నార్మ్స్ ప్రకారం కాకుండా అధిక జిన్నింగ్ చార్జీలు వసూలు చేస్తున్నారని, కేవలం లింటు సీడ్ కు మాత్రమే జిన్నింగ్ చార్జీలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. దూదిని రైతుల సమక్షంలోనే తూకం వేయాలని పెరిగిన పెట్టుబడి ప్రకారం ప్యాకెట్ పై రేట్లు పెంచాలని త్వరలో ఈ సమస్యల పరిష్కారానికై కార్యచరణ చేపడుతున్నట్లు అలాగే ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యల పరిష్కారానికై వారి దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబుతో, శ్రీనివాస్ యాదవ్, లవన్న,విష్ణు రంగస్వామి, చిన్న రాముడు, జమ్మన్న, ఆశన్న, బలిజరాజు, గుండన్న, ఉప్పరి కృష్ణ,రమేష్, నాగర్ దొడ్డి కృష్ణ, 0తదితరులు పాల్గొన్నారు.

# గణంగా అయ్యప్ప స్వామి పడిపూజ...

**- నిర్వహకులను సన్మానించిన వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీదర్.... చిమనగుంటపల్లి లో మారుమ్రోగిన అయ్యప్ప శరణు ఘోష**





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం చీమల గుంట పల్లి గ్రామంలో ఆదివారం సత్యనారాయణరావు కుమారుడు రాఘవేందర్ రావు శ్రీ అయ్యప్పపడి పూజ ఘనంగా నిర్వహించారు వనపర్తి గురు స్వాములు ముత్తుకృష్ణ నరేందర్ గురు స్వామి ఆద్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో స్వామి వారి ఊరేగింపు అభిషేకం అష్టోత్తరం దివ్య పదునెత్తంబడి బిక్ష కార్యరక్రమాలు గణంగా నిర్వహించారు చుట్టుప్రక్కలనుండె కాకుండా హైదరాబాద్ అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గున్నారు ఇంతపెద్ద ఎత్తున గ్రామలో అయ్యప్ప పూజ నిర్వహించిన సత్యనారాయణ రావు రిటైర్డ్ టీచర్ కుమారుడు రాఘవేంద్రరావు లను వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మరియు అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సభ్యులు గణాంగ సన్మానించారు కార్యక్రమలో గురు స్వాములు ముత్తు కృష్ణ నరేందర్ వాకిటి శ్రీధర్ మదనపురం గోపి శర్మ అదినారాయణ కృష్ణా సాగర నగేష్ వెంకన్న బుచ్చిరెడ్డి ఆనంద్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆస్పత్రులలో ఫీజుల దోపిడిని అరికట్టాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రైవేట్ ఆస్పత్రులలో ఫీజుల దోపిడిని అరికట్టాలి అంటూ ప్రగతిశీల యువజన సంఘం , ప్రగతిశీల మహిళా సంఘం ప్రైవేట్ ఆసుపత్రి ఫీజుల దోపిడీ పై ఉద్యమానికి సంబంధించిన వాల్ పోస్టర్ ను జిల్లా కేంద్రంలోని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం రోజు విడుదల చేశారు . రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యం టెస్టుల పేరులతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. ప్రతి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు మెరుగుపరచాలని పూర్తిస్థాయిలో వైద్య సిబ్బంది నియమించాలని వారు డిమాండ్ చేసారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కొకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757